

గంధం యాజ్ఞవల్క్య శర్మ

# ఇన్వెస్టిగేషన్

చెల్లాయ్ "చంటి" వచ్చింది బాంబే నుండి. నెలరోజుల పాటేదో ట్రైనింగ్‌కు వెళ్ళాడట వాళ్ళాయన- "ముస్సోరి".

వచ్చిన నాటినుండి దాని సుపుత్రుడు 'బాబిగాడొ'కటే గొడవ, బూట్ స్టాకింగ్స్ పోయాయట, 'కొనమని'.

'చంటికి' ఏదో షాపింగు వుందట. ఆ సాయంత్రం బయలు దేరాము- "కల్పనా" సూపరు మార్కెట్టుకు అబిడ్స్ లో ఈ మధ్యనే ఓపెన్ చేసారు. చాలా పెద్దది. కావలసినవి కొనుక్కున్నాక సూపర్ మార్కెట్టంతా ఓసారి చూదామన్నట్లు అన్ని సెక్షన్సు తిరుగుతున్నాము.

"పోర్సిలిన్ వేర్"ను పరిశీలిస్తున్న వ్యక్తి మీద నాచూపులు నిలిచిపోయాయి. పరిచయస్తురాలిలా అనిపించింది. కాని ఎవరో గుర్తురాలేదు. చూసిన కొద్దీ ఆ ముఖం ఎక్కడో పరిచయం అయినదే అనే నమ్మకం కలుగుతోంది.

ఆమె నన్ను నవ్వు ముఖంతో 'గ్రీట్' చేస్తున్నట్లు క్షణకాలం చూసి.. దగ్గర కొచ్చింది.

"కులాసానా-" పలుకరించాను.

"ఆ" సంశయంగా చూస్తూ వుండిపోయింది.

"మన పరిచయం..?"

"అదే..ఎక్కడా"..అని ఆలోచిస్తున్నాను.

"జ్ఞాపకం రావటం లేదు.. ఎక్కడో కలుసుకొన్నాము–"

"అవును.. ఎక్కడ ?"

జ్ఞాపకం చేసి కో...వానికి ప్రయత్నిస్తూ ఒకరినొకరం నవ్వు...గా చూసుకొంటూ వుండిపోయాము కొద్దిసేపు.

"మేముంటున్నది "నల్లకుంట––, ఏరియా...మీది..?"

"అబ్బే! కాదండి.. ప...ది సంజీవరెడ్డినగర్".

"అంటే కనీసం ఒకే ...వు నుండి వచ్చే సిటీ బస్సులో కూడ ప్రయా...ంచే ప్రయాణికులం కాదన్న మాట.

"సిటీ బస్సులా.. బా...య్. అవంటే నాకు భయం! మాకు కారుంది."

"మరి మన పరిచయ...?"

"మీ కాలేజి చదువెక్కడ?" ప్రశ్నించింది.

"క్వీన్ మేరీస్" మ...ను. ఆ తరువాత పోస్టు గ్రాడ్యుయేషన్ ఇన్ జర్నలిజం–' ఉస్మానియా" అన్నాను.

తన చదువంతా ...విజయనగరమేనట–' బియస్సి–ఫిజిక్సు–"డి...మా" ఇన్ మ్యూజిక్.

బంధుత్వాలు – స...త్వం గల మహిళా సంఘాలు.. స్నేహితులు ...లా మేం ఒకరికొకరు ఎదురవ్వటానికి అవకాశా...న్న అన్ని రంగాలను వెతికి చూసాము– అబ్బే ఒక్క సామ్యమూ కన్పించలేదు.

"మీరేం చేస్తారు? ప్ర...ంచింది.

"ప్రెస్ రిపోర్టర్ని– మ... మీరు?"

"మావారు, హోమ్ డిపార్టుమెంటులో డిప్యూటి సెక్రటరి– నేనొ... గృహిణిని– అంతే!"

"పేరు?"

"మిసెస్.నళిని కృష్ణగోపాల్".

"నా పేరు మిస్.ధవళ" అన్నాను.

"ఎందుకనో ఇన్ని తే...లు – వైరుధ్యాల తరువాత కూడా – మనం ప...చితులం కాదేమో' అనిపించటం లేదు కదూ–

"అవును"

"అదే మన పరిచయం ఎలా.. ఎక్కడ?"

మా ప్రశ్నలు మొదటి...చ్చాయి.

మా యిద్దరి సంభాషణని ...టున్న చెల్లి 'చంటి' – "మీరు ప్రశ్నించుకొని ...ధించుకోవటానికి ఒక్క అవకాశము మిగిలి వు...ది" అంది.

ఏమిటన్నట్లు చూసాను.

"మీ పూర్వ జన్మ వివ...లు".


నవ్వుకొన్నాము. మళ్ళీ 'చంటే' అంది..

"బహుశ ఆ జన్మలలో ...ా – తూర్పు – పడమర దేశాల వారుగానో – లేక ఒకరిది మానవజన్మ – మరొకరిది దేవతా జన్మగానో వుంటారేమో–"

మరోసారి నవ్వుకొన్నా...ు.

"లేదండి, ఈ జన్మతాలూకు వాసనే యిది. ఎటొచ్చీ– గుర్తు రావటం లే...– అంది నళిని.

"పోనీ, ఒకటి చేయండి. ...క్కవారం సెలవు పెట్టుకొని ఆలోచించుకొండి జ్ఞాపకం వస్తే ఎలా ఎక్కడ పరిచయమో ము...టించుకొండి–" సూచించింది చంటి.



"బావుంది ఐడియా" అనుకొన్నాము ఇద్దరం. మా "చిరునామాలను" చెప్పుకొన్నాం నోటితోనే"

అంతలోనే వాళ్ళాయన వచ్చారు– 'అయిందా ...షాపింగ్' అంటూ.

"దిస్ ఈజ్ కృష్ణగోపాల్" పరిచయం చేసింది వాళ్ళాయనను.

"గ్లాడ్ టు సి యు–"

"అయామ్ మిస్ ధవళ రిపోర్టర్ 'సదరన్ ...యిల్' అండ్ దిస్ ఈజ్ "మిసెస్ భార్గవి" ... సిస్టర్" అన్నాను చంటిని చూపుతూ.

పరిచయాలయ్యాక విడిపోయాము.

బయటకొచ్చి నేనూ, చంటి, బాబి ఆటోలో కూర్చున్నాక యాధాలాపంగా చూసాను పార్కింగ్ ప్లేస్ కేసి–

నళిని "మారుతిసుజికి" కారులో కూర్చొని వుంది. వాళ్ళాయన కాలుస్తున్న సిగిరెట్ పారేసి కారులో ఎక్కబోతున్నాడు. కారు డోరు తెరిచే వుంది. కారులో ఒదిగి కూర్చొన్న "నళిని"ని చూడగానే– మనసులో ఎక్కడో "క్లిక్" మన్నట్లు జ్ఞాపకానికొచ్చింది– అవును! సరిగ్గా అలాగే.. అలాగే ఒదిగి కూర్చొంది– పోలీస్ 'ట్రెక్కర్' వ్యాన్ లో ఆనాడు 'నళిని'.

మూడునెలల నాటి సంఘటన గబుక్కున జ్ఞాపకం రావడంతో – ఆటో నుండి హడావుడిగా ది... వాళ్ళ మారుతి కేసి రెండడుగులు వేశాను.

నన్నే చూస్తున్న "నళిని" మోములో ఏదో చిన్న ఆశ్చర్యం! అంతలోనే మనసుపై మరో 'ఫ్లాష్'! నేనేం చేయబోయానో– నా కర్థమై నేను హడావుడిగా దిగటం వాళ్ళకేం సంబంధించింది కాదన్నట్లు – ఓసారి 'వానిటిబ్యాగ్' పరిచూసుకొని మళ్ళీ ఆటో ఎక్కాను–

"మారుతి" స్టార్టయి వెళ్ళిపోయింది.

"ఏమిటి..?" చంటి ప్రశ్నించింది.

మా పరిచయం ఎక్కడిదో జ్ఞాపకం వచ్చింది.

"ఎక్కడిది – ఈ జన్మ...లూకేనా–"

"అవును–మూడునెలల క్రిందటిది."

"అయితే – పిలిచి జ్ఞాపకం చేయక పోయావా?"

"అనే ఆటో ది...

కాని...వాళ్ళాయనవున్నారుగా.."

మూడునెలల క్రిందటి నాటి సంఘ... "చీఫ్" పిలిచి– మెహిందిలోని బ్రోతల్స్ ను ... చేస్తూ ఒక "సెంటర్ స్ప్రెడ్" ... చేయకూడదూ "మనవీక్లీకి" అన్నారు.

"నేనా?" అన్నాను.

"అవును మీరే! ఈ మధ్య ప్రెస్ లో 'మెహి... వార్తలు చాల వస్తున్నాయి. ఆ వార్తలన్నీ పో... డిపార్టుమెంటు వారిస్తున్న వార్తలే. వాటి... వున్న నిజా నిజాలను– అక్కడి దయ... గాధలను మీరైతేనే సరిగ్గా 'ఇన్వెస్టి... చేయగలరని నా విశ్వాసం"–

క్షణం ఆలోచిస్తూ వుండిపోయాను–

"ఇలాంటి సబ్జెక్టును ఒక స్త్రీ విలేఖరి అం... సానుభూతితో కవర్ చేయగలరు–అ... బాధితులు– తాడితులు– స్త్రీలే కనుక–" అ... చీఫ్.

'ఒక స్త్రీగా అలాంటి ప్రదేశా... ప్రవేశించటమా..?' అని క్షణం సంకోచించి... వృత్తి ధర్మాన్ని జంకు కొంకు లేకు... నిర్వర్తించాలనే నా సంకల్పబలం నన్ను ... తట్టింది.

"సరే" అన్నాను–

"గుడ్! మీరు ముందీ పుస్తకాలు 'చూ...' అంటూ కొన్ని పుస్తకాలిచ్చారు– చీఫ్.

"కాల్ గరల్స్ ఇన్ వెస్ట్రన్ యూరప్"

"లైసెన్సుడ్ బ్రోతల్స్ ఆఫ్ పారిస్"

"బొంబే రెడ్ లైట్ ఏరియా"

"చత్తర్ బజార్ – పూనా–"

వాటిలో చాలా సమాచారం దొరికింది. ... పరిశోధించవలసిన సబ్జెక్టు మీద.

ఆ సాయంత్రానికల్లా 'మెహింది'ని గు... కొంత సమాచారం సేకరించ గల్గాను. సమా... చేత మోసగించబడి, రకరకాల కారణా... తిరస్కరింపబడ్డ– "బిడ్డ" లెందరో ఆ మెహింది...

"మేం ఇంతకంటా మంచి పొరుగున్న ఇంటికి ఇల్లు మారిపోతున్నాం" అంది నారాయణమ్మ పొరుగింటి సుబ్బలక్ష్మి తో.

"మేం కూడా".

"అదేమిటే; మీరు కూడా ఇల్లు మారిపోతున్నారా?"

"లేదు; మేం యిక్కడే వుండి పోతున్నాం."

---

బానిసల కంటే హీనంగా తమ బ్రతుకులను వెలబెట్టుకొంటున్నారు. ఘరానా పురుషపుంగవులెందరో ధనాన్ని వెదజల్లి తమ విలాసాలను చెల్లించుకొంటున్నారక్కడ.

అక్కడ 'ఆడది' అలంకరింపబడిన బొమ్మ. ఒక భోగవస్తువు.

అక్కడి వారి నెలాగైనా కలిసి ఇంటర్వ్యూ చేయాలని బయలుదేరాను.

కాని,-

అవి రంగేలిరాజాలకే స్వాగత మందిరాలు. నాలాంటి వారికి అభేద్యమయిన ఉక్కు ప్రాకారాలు. రెండురోజులు ప్రయత్నించాను. ఒక రిపోర్టరుగా అక్కడికి నా ప్రవేశం అసాధ్యమనిపించింది. కొంత డబ్బాశ చూపి.. ఓ బ్రోకరును పట్టుకున్నాను. ఎలాగోలాగ అక్కడకు ప్రవేశం కల్పిస్తానని మాటిచ్చి- ఒక భవనంలోకి తీసుకొని వెళ్ళాడు- "బొంబే రెడ్ లైట్ ఏరియా నుండి సరుకు రవాణా చేస్తారు." అని నన్ను పరిచయం చేశాడు బ్రోకరు.

క్రిందకు పైకి చూసి "మాట్లాడుకుందాము కొంచెం సేపలా కూర్చోండి" అంటూ కుర్చీ చూపించింది, ఆ బ్రోతలు కీపరు "షమ్మీ బేగం"- తానేదో పని తొందరలో వుంది లాగుంది. "మన కంపెనీ చూపిస్తానంతలో" అంటూ బేగంకు చెప్పి నన్ను తన వెంట రమ్మన్నట్లు లేచాడు బ్రోకరు.

ఆ హాలు నంటి పెట్టుకొని వున్న ఒక్కొక్క గదినే పరిశీలిస్తూ నడిచాను. కొన్ని గదుల తలుపులు మూసి వున్నాయి. మరికొన్ని తెరచే వున్నాయి. ఆ గదులలో-

నలిగిపోతున్న - పువ్వుల్లా

కరిగిపోతున్న - దివ్వెల్లా

మాంసపు ముద్దల్లా, అర్థనగ్నంగా వున్నారా పసివాడని కన్నెపిల్లలు. వారి కన్నులలో ఎక్కడో ఆరకొర ప్రాణాలు.

వెలిసిపోయిన బొమ్మల్లా వున్నారు

అవి గదుల్లా లేవు..ప్రాణాలున్నవాళ్ళుంచిన మార్చురీల్లా వున్నాయి.

అంతలోనే 'పోలీసరెడ్' అంటూ ఒక పొలికేక! అటూ ఇటూ పరుగులుతీస్తూ-పారిపోతున్నారంతా.

బిలబిలమంటూ వచ్చిపడ్డారు పోలీసులు- ఇనుపటోపీలతో-

"స్పెషల్ స్క్వాడ్" రెడ్- మనం ఏం చెప్పినా వినరు"- అన్నాడు నా వెంట వచ్చిన బ్రోకరు.

అలాగే,అయింది. ఏం చెప్పినా వినలేదు. మమ్మల్ని చుట్టుముట్టారు.

అన్ని గదులూ వెతికి, అందరిని ఓ పోలీసు వ్యాన్ లో ఎక్కించారు. ఆ వ్యాను నిండిపోగా, షమ్మీబేగంను, నన్ను, మరొకరిని, ఇన్ స్పెక్టర్ వచ్చిన పోలీస్ 'ట్రెక్కర్'లో ఎక్కించారు.

అదిగో! అక్కడ చూచాను. మాతోపాటు మూడవ వ్యక్తిగా ఎక్కిన-"నళిని"ని.

తెల్లని పట్టుచీరలో - ఎంతో 'రిచ్'గా అలంకరించుకొని వుంది. పోలీసు ట్రెక్కర్ లో అచ్చు- ఈనాడు మారుతిలో ఒదిగి కూర్చున్న భంగిమ లాంటి భంగిమలోనే కూర్చొంది, ఆనాడుకూడ ఆమె వెఖరి, సంఘంలో పై స్థాయిని సూచిస్తోంది. కాని పోలీసరెడ్ లో దొరికిపోయింది?

చీప్ "బ్రోతల్స్" పై యిచ్చిన పుస్తకాలలో చదివాను. ఈ వృత్తి లోనికి దిగటానికి కారణాలు- దారిద్ర్యం, నిస్సహాయత, సంఘ తిరస్కారం మొదలయినవిగా,.. అక్కడక్కడ మితిమీరిన ధనాపేక్ష - విశృంఖల స్వభావం కూడానట.

ఏమో! ఒక అభిప్రాయానికి రాలేకపోయినా.. ఎందుకో నళిని పట్ల సానుభూతిలో కూడిన అభిప్రాయం కలుగలేదు-

"పోలీస్ స్టేషన్"కు వెళ్ళగానే ఈ రెడ్‌ను "గెడ్" చేసిన అసిస్టెంట్ కమీషనరును కలిసి నా ఐడెంటిటి చూపి, నేనక్కడ ఎందుకున్నానో చెప్పాను.

"సారీ! మేడం!.. మీరెళ్ళవచ్చు" అంటూ అక్కడున్న సబ్ ఇన్ స్పెకర్టరుతో నాకు మా ఆఫీసు వరకు వాళ్ళ జీపులో లిఫ్ట్ యివ్వమని చెప్పాడు.

"ధాంక్సు"... అక్కరలేదు-" అంటూ బయటకు వచ్చివేసాను. అలా బయటకు వస్తూ గమనించాను ఆ పట్టుచీర కట్టుకొన్న "శ్రీమంతురాలు" వరాసగ్గా నిలువబెట్టి పేర్లు నమోదు చేసి కొంటున్న ఆ ముద్దాయిలలో లేదని. పోలీసులు ఆమెకు లొంగారో- లేక ఆమె పోలీసులకు లొంగిందో - ఏమయితేనేం ఆమె చట్టానికి అప్పగింపబడలేదు-" అనుకొన్నాను.

• • •

"సో... ఆమెకి మీరెక్కడ కలుసుకున్నారో వాళ్ళాయన ముందు జ్ఞాపకం చేయకుండా- 'ఓ స్త్రీమూర్తిని రక్షించానంటావు" అంది చంటి అంతా విని.

మూడవ నాడు 'నళిని' నుండి జాబు వచ్చింది.

మిస్ ధవళగారూ!

ముందు మీరు నన్ను క్షమించాలి! ఆ రోజు సూపర్‌మార్కెట్ లో మిమ్మల్ని మొదట గుర్తింపకున్నా మీరు ఆటోలో ఎక్కికూర్చున్న 'తీరు' చూచాక- మనం ఎక్కడ కలిసామో గుర్తించగలిగాను - మూడునెలల క్రిందట 'మెహంది' నుండి- పోలీస్ స్టేషను వరకు పోలీస్ ట్రెక్కర్ ప్రయాణం చేశామిద్దరం.

ఈ విషయం జ్ఞాపకం రాగానే- మీతో చెప్పవుండేదాన్నే -కాని- మీ ప్రక్కన మీ చెల్లివుంది. మీ పట్ల ఆమెకు మలకన భావన కలిగించడం ఇష్టం లేక పోయి ఆగిపోయానాక్షణాన.

నేనాక విచిత్రమైన పరిస్థితిలో మెహందికి రావలసి వచ్చింది. మా వంటావిడ 'సుభద్రమ్మ' గారు- చాలా కాలంగా మాకు సన్నిహితురాలు- ఆమెకు ఒక్కగానొక్క కూతురు. ఆ అమ్మాయికి గారాబంతో కొంచెం విచ్చలవిడితనం అలవడింది. ఆపైన చెడ్డ స్నేహాలు. ఎలా చిక్కుకుపోయిందో మెహందిలో చిక్కుకు పోయింది.

సుభద్రమ్మగారొకటే గొడవ - ఎలాగైనా కూతుర్ని అక్కడి నుండి తప్పించి తన కప్పగిస్తే - జాగ్రత్త పడతానని-

చెప్పానుగా మావారు "హోమ్ డిపార్ట్ మెంటులో డిప్యూటి సెక్రటరి" అని. వారికి సుభద్రమ్మగారికి సాయం చేయమని చెప్పాను. ఆ ఏరియా ఎ.సి.కి చెపుతానంటూ తాత్సారం చేశారు.

సుభద్రమ్మగారి ఆందోళన చూడలేక 'ఆనాడు' ఆమెగారిని తీసుకొని నేనే ఎ.సి.ఆఫీసుకి వెళ్ళాను. ఆయన నాకు పరిచయమే. తీరా మేము ఆయన ఆఫీసుకి వెళ్ళేసరికి - ఇంతకుముందే 'రైడ్'కు మెహందికి వెళ్ళారని చెప్పారక్కడ.

సుభద్రమ్మగారిని తీసుకొని మెహందికి వెళ్ళాను- ఎ.సి.గారిని కలిసి వాళ్ళ అమ్మాయిని గుర్తించవచ్చని.

కాని అలా ఆ ప్రాంతానికి వెళ్ళటం ఎంతటి పొరపాటో ఆ క్షణాన గుర్తించలేకపోయాను.

కారును దూరంగా వదలి- రెడ్ జరుగుతున్న ఆ భవనంలోకి వచ్చిన నాకక్కడ ఎ.సి.గారు కన్పించలేదు- హడావుడిగా, పారిపోతున్న అమాయకను చూస్తూవున్న మమ్మల్ని కూడా- మేం చెప్పేదేమిటో వినకుండా "ట్రెక్కర్" ఎక్కించారు.

స్టేషన్ కు చేరేసరికి - అప్పటికే అక్కడకు చేరిన మా డ్రైవరు ద్వారా సమాచారం విన్న ఎ.సి.ఎదురొచ్చి ట్రెక్కరు దించి నన్నూ, వ్యాన్ లో వున్న సుభద్రమ్మను- వాళ్ళ అమ్మాయిని - పంపించివేశారు. అప్పటికే మీరు స్టేషన్ లోకి వెళ్ళిపోయినట్లుంది-

ఆనాడు మిమ్మల్ని గురించి, నేనన్యధా భావించాను- కాని మీరు ప్రెస్ రిపోర్టరని ఈ రోజు ఊహించగల్గాను - మీరు ఏదో విచిత్ర పరిస్థితులలో అక్కడ చిక్కుకు పోయి వుంటారని. మీరొక్కరే చిక్కుకోవటానికి "నా లాంటి స్థితి మీకు అన్వయించుకోలేకపోయి" మీ గురించి అన్యమైన భావాన్ని నా మదిలోకి రానిచ్చినందులకు- క్షమించమని మరోసారి కోరుకుంటున్నాను.

-నళినికృష్ణగోపాల్.

నళిని కృష్ణగోపాల్ ఫోన్‌నంబరు డయల్ చేయడంలో నిమగ్నమయ్యాను- నేనూ ఆమెగారికి క్షమాపణ చెప్పుకోవాలిగా- అలాంటిదే అయిన నా భావదోషానికి! ●